విషయము నెం. 217 :

రి.క.నెం.835/92-జి3.

విషయము :- నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం - సర్వే నెం.44/2 నుండి 7, 45/1, 46/2 నుండి 7 మద్దిలపాలెం గ్రామమునకు చెందిన లేఅవుట్ క్రమబద్ధీకరణ - అనుమతి కొరకు - కోరడమైనది.

---

ఎజెండా నోటు :

కమీషనరు, నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారు, సర్వే నెం.44/2 నుండి 7, 45/1, 46/2 నుండి 7కు చెందిన మద్దిలపాలెం గ్రామమునకు సంబంధిత లేఅవుట్‌ను క్రమబద్ధీకరణకై నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం వారిని కోరి యున్నారు. పైన ప్రతిపాదించబడిన భూములు నగరాభివృద్ధి సంస్థ భూ అధిగ్రహణములో యున్నందు వలన, సంస్థ తన తీర్మానము నెం.174, తే/24-08-1992దీన సదరు ప్రతిపాదించబడిన భూములను భూ అధిగ్రహణము నుండి మినహాయించుటకు తీర్మానము చేసి యున్నది. సదరు భూములలో హెచ్చుగ కట్టడములు మరియు అభివృద్ధి పనులతో నిండి యున్నది. దీని యొక్క మొత్తం విస్తీర్ణము ఎ.23-44 సెంట్లు.

నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారు సర్వే నెం.44/భాగం మరియు 46/భాగంలో విస్తీర్ణము ఎ.14-22 సెంట్లకు క్రమబద్ధీకరణకై ప్రతిపాదనలు పంపి యున్నారు.

మరియు భానునగర్ వెల్ఫేర్ అసోసియేషన్ యొక్క కార్యదర్శి, ఒక అర్జీతోపాటుగ, ప్లాను ను దాఖలు పరుస్తూ, ఎ.3-80 సెంట్లు సర్వే నెం.46 భాగంలో భూమిని క్రమబద్ధీకరణకై విన్నవించి యున్నారు. యిందు సంబంధిత వ్యక్తులు, యింటి ప్లాను ఛార్జీలు, నగరాభివృద్ధి సంస్థ అభివృద్ధి రుసుములు మొదలగునవి చెల్లించి యున్నట్లు తెలిపి యున్నారు.

పైన పేర్కొన్న విషయములు అన్నియూ, కూలంకషముగ పరిశీలించడమైనది. సదరు సర్వే నెంబర్లకు చెందిన లేఅవుట్‌ను పరిశీలించగా, 80 శాతం మేర వరకు భవన నిర్మాణములు జరిగియున్నట్లునూ, మరియు నగరపాలక సంస్థ విశాఖపట్నం వారు, రోడ్లు, లైట్లు మొదలగు సదుపాయములు కల్పించియున్నట్లు కనుగొనడమైనది.

సర్వే నెం.47కు చెందిన భూములు కొంత మేర వరకు అభివృద్ధి చెందినప్పటికీ, నగర-పాలక సంస్థ వారు వాటియొక్క క్రమబద్ధీకరణకు ప్రతిపాదనలు పంపి యుండలేదు.

---

దయచేసి త్రిప్పిచూడుడు..2/-

:: 2 ::

కావున ఎ.18-02 సెంట్లు విస్తీర్ణము గల లేఅవుటును ఈ దిగువ సూచించిన విధముగ క్రమబద్ధీకరణకై ప్రతిపాదించబడినది.

| | | | |
|---|---|---|---|
| మొత్తం విస్తీర్ణం | | ఎ.18-02 సెంట్లు | |
| ప్లాట్లు విస్తీర్ణం | : | ఎ. 14-10 | 78 శాతం |
| రోడ్లు విస్తీర్ణం | : | 3-92 | 22 శాతం |
| ఖాళీ విస్తీర్ణం | : | – | – |
| మొత్తం | : | ఎ. 18-02 | 100 శాతం |

పైన తెలిపిన లేఅవుట్, ఆంధ్ర ప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ వారి భూ అధిగ్రహణములో యున్న మరియు వాగు భూములను తీసివేయగా మిగిలిన భాగంలో క్రమ బద్ధీకరణ చేసి చేయుటకుగాను, నగరాభివృద్ధి సంస్థ అనుమతి కొరకై ఈ దిగువ పొందు పరచబడిన షరతులతో అనుమతి కోరడమైనది.

1. బెటర్మెంటు ఛార్జీలు వసూలు
2. 10 శాతం ఓపెన్ స్పేస్ ఛార్జీలు నగరపాలక సంస్థకు కట్టుట.
3. అభివృద్ధి ఛార్జీలు నగరాభివృద్ధి సంస్థకు కట్టుట.
4. మరియు ప్రభుత్వం వారి పత్రములు నెం.65 ఎం.ఎ., తే/05-02-1992దీ వారి నిబంధనల మేరకు గానూ,

Sd/-

కావున నగరాభివృద్ధి సంస్థను ఈ విషయమై అనుమతి కొరకు కోరడమైనది.

247 ఆమోదించడమైనది.